# ప్యాకేజీతో స్టీల్‌ప్లాంటుకు
# నూతనశక్తి



**విశాఖపట్నం, నవభూమి :** విశాఖ ఉక్కు కర్మాగారం సత్తా ఏంటో దేశానికి చూపించాల్సిన సమయం వచ్చిందని ఎంపీ ఎం.శ్రీభరత్ అన్నారు. స్టీల్‌ప్లాంటుకు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన రూ. 11,440 కోట్లు ప్యాకేజీని సద్వినియోగం చేసుకునేందుకు అధికారులు, ఉద్యోగులు, కార్మికులు కృషిచేయాలని పిలుపునిచ్చారు. మూడేళ్ల తరువాత మరోసారి సహకారం కోసం వేచి చూసే పరిస్థితి రాకూడదన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్యాకేజీకి పదింతలు భవిష్యత్తులో తిరిగి దేశానికి ఇవ్వాలని పేర్కొన్నారు. ప్యాకేజీ ద్వారా ప్లాంటు కార్యకలాపాలకు నూతనశక్తి వస్తుందన్నారు. గతంలో వాజపేయి హయాంలో అప్పటి ఉమ్మడి ఏపీ సీఎం చంద్రబాబునాయుడు, దివంగత ఎర్రన్నాయుడు, విశాఖ ఎంపీ ఎంవీవీఎస్ మూర్తి కలిసి ప్లాంటును కాపాడారని గుర్తుచేశారు. ఇప్పుడు సీఎం చంద్రబాబునాయుడు, భారత ప్రధాని నరేంద్రమోదీ, నిర్మలాసీతారామన్, కుమార్‌స్వామితో చర్చించడంతో రివైవల్ ప్యాకేజీ ప్రకటించారన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారంలో సంస్థాగతంగా సమూల మార్పులు తీసుకువచ్చేలా, ఆ దిశగా ఉక్కు మంత్రిత్వశాఖ ముందడుగు వేసేలా స్థానిక ఎంపీగా బాధ్యత తీసుకుంటానని శ్రీభరత్ అన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఉక్కు కర్మాగారం రక్షణకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ఎన్నికల మేనిఫెస్టోలో కూటమి అభ్యర్థిగా తాను ఇచ్చిన ఏడు హామీల్లో ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కాకుండా చూస్తానన్నది ఒకటని శ్రీభరత్ పేర్కొన్నారు. దానికి కట్టుబడి లోక్‌సభ సభ్యుడిగా ప్రమాణం చేసిన వెంటనే కేంద్ర ఉక్కుమంత్రి కుమార్‌స్వామి వద్దకు వెళ్లి కర్మాగారం గురించి వివరించానన్నారు. ఇంకా పలు సందర్భాలలో కేంద్ర మంత్రులను కలిసినపుడు ఇక్కడ పరిస్థితి వివరించి కర్మాగార కార్మికులకు భరోసా కల్పిస్తూ వచ్చానన్నారు. కర్మాగారంలో కీలక పోస్టుల్లో సమర్థులను నియమించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర క్యాబినెట్‌ను ఒప్పించి ప్యాకేజీ ఇచ్చిన ప్రధాని నరేంద్రమోదీకి శ్రీభరత్ కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, నారా లోకేశ్, కూటమి నేతలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావు, విశాఖ పార్లమెంటు అధ్యక్షుడు గండి బాబ్జీ, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌చార్జి సీతంరాజు సుధాకర్, టీడీపీ ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# మద్దుకూరి చేసిన సేవలు
# ప్రజలు మరువలేరు








# వలస బండి పట్టణ బాట

- ◆ పల్లెలకు పల్లెలు వలస బాట ◆ వందలాది కుటుంబాలు వలసబాట
- ◆ ఖాళీ అవుతున్న గ్రామాలు ◆ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్న అధికారులు



**కౌతాళం, జనవరి19, నవభూమి :** కౌతాళం మండల పరిధిలోని పల్లెలల్లో రోజు రోజుకు గ్రామాలలో ప్రజలు వలస బాట పడుతున్నారు. ఈ సంవత్సరం పంట నష్టం కావడంతో గ్రామాల్లో దేవర ముగించుకుని చేసిన అప్పుల గాను పల్లెల్లో కూలి పనులు లేక పట్టణాలకు బయలుదేరుతున్న పల్లె వాసులు చివరికి స్కూల్ లో చదువుతున్న పిల్లలు కూడా వారి తల్లిదండ్రుల తో కలిసి వలస బాట పట్టారు. ఉపాధి హామీ పై సరియైన అవగాహన కల్పించడంలో అధికార విఫలమయ్యారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. కౌతాళం మండలం లోని పొదలకుంట, అగసలదిన్ని, కౌతాళం , కాత్రికి, చిర్తపల్లి, ఉరుకుంద , మల్లన్న హట్టి , దమ్మలదిన్నె గ్రామాల్లో వందలాది కుటుంబాలు గుంటూరు, తిరుపతి, బెంగళూరుకు వెళ్లారు. లారీలు, టిప్పర్లలో ముఠా ముల్లా సర్దుకుని వాహనాల్లో తరలివెళ్లారు. ఈ సంవత్సరం సరిగ్గా వర్షాలు పడిన మిరప రైతులకు తీవ్రంగా దెబ్బతీశాయి. వేసిన పత్తి సరైన గిట్టుబాటు ధర లేక పంటకు తెగ్గుళు, రైతుకు దిగ్గళు అన్నట్టు దిగుబడులు లేక, ఉన్న మిరపకాయలకు మొత్తం తెల్ల గా కాయలు కావడం, ఇటు ధర లేక చాలా మంది రైతులకు మిరప తెంచిన కూలీలకు కూడా డబ్బులు సరిపడటం లేదు. దీంతో రైతులు ఉన్న కాటికె తెంచుకుని వలస బాట పట్టారు. ఇటు ప్రభుత్వం కూడా ఉపాధి హామీ పథకానికి పనిచేసిన సమయానికి డబ్బులు రాకపోవడంతో మండలం లో కొన్ని గ్రామాలలో ఉపాధి కూలీలు వారం రోజులు పనికి వెళ్తే 5 రోజుల కూలీ డబ్బులు మాత్రమే జమ అవుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. అవి కూడా వారానికి 1000 రూపాయలు అనగా రోజుకు 200 చొప్పున కూలీ డబ్బులు పడ్డాయాని. అది కూడా ఇప్పటికి 4వారలు పని చేసినా ఇంకా డబ్బులు రాక కూలీలు లబో దిబో మంటున్నారు. అలాగే కొంత మంది కూలీలకు 100 రోజుల పనిదినాలు పూర్తి కావడంతో వారు ఇబ్బంది పడుతున్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం కనీస పని దినాలు 200 రోజులు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. కావున ఈ కూటమి ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్ ఇచ్చి ఆదుకోవాలని రైతు కూలీ సంఘం నాయకులు జగదీష్ పేర్కొన్నారు.



# రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు సాగుదారులకు సాగుపట్టాలు వెంటనే మంజూరు చేయాలి

### దళిత సేన డిమాండ్



**దెందులూరు జనవరి19 నవభూమి** ఏలూరు జిల్లాచింతలపూడి నియోజకవర్గం లింగపాలెం మండలం ధర్మాజీగూడెంలో దళిత సేన ఏలూరు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సికా కొల్లు స్టాలిన్ మరియు ఏలూరు జిల్లా దళిత సేన జనరల్ సెక్రటరీ పింగులు ఈదియా అధ్యక్షతన జరిగిన దళిత సేన నాయకుల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పూర్వం నుండి నేటి వరకు సాగు చేస్తూ జీవనాధారంగా జీవిస్తున్న ఎస్సీ ఎస్టీ బీసీ బడుగు బలహీన వర్గాల కు చెందిన వారు బండి దారి పోరంబోకు భూములు, గయ్యాలి భూములు ,గుట్ట పోరంబోకు భూములు, అటవీ భూములను సాగు చేసుకునే సాగుదారులకు గ్రామసభ రాజకీయాలతో సంబంధం లేకుండా ఎవరైతే సాగు చేసుకుంటున్నారు వారిని గుర్తించి వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సాగు పట్టాలు మంజూరు చేయాలని రవి ప్రకాష్ డిమాండ్ చేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఈ విషయం దృష్టి సారించి తక్షణమే సాగుదారులకు సాగు పట్టాలు మంజూరు చేయాలని రవి ప్రకాష్ విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో లింగపాలెం మండల బీసీ సెల్ అధ్యక్షులు కొప్పుల నాగేందర్ లింగపాలెం మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు లక్క పాము దాసు లింగపాలెం మండల కార్యదర్శి సికాకొల్లు మోహన్ రావు దళిత సేన నాయకులు పాల్గొన్నారు

# ప్రతి ఉద్యోగి కష్టపడి పనిచేస్తేనే ఏ కంపెనీ అయినా విజయవంతం అవుతుంది

### ఇంట్రాన్ జోనల్ మేనేజర్ సురేష్

**దెందులూరు జనవరి 19 నవభూమి** మన ఇంట్రాన్ కంపెనీలో పని చేసే ఉద్యోగులు ఎంతో నీది నిజాయితీలతో నిబద్ధతుతో విధులు నిర్వహిస్తూ కంపెనీ ఉన్నతకు పనిచేస్తూ కంపెనీని ఈ రోజున మంచి స్థానంలోకి వెళ్ళింది కృషి చేయడం చాలా అభినందనీయమని ఇంట్రాన్ కంపెనీ జోనల్ మేనేజర్ సురేష్ అన్నారు. గత రెండు రోజులుగా హైదరాబాదులోని హయత్ హోటల్లో ఇంట్రాన్ కంపెనీ ఉద్యోగులతో వార్షిక సమావేశంలో పాల్గొని పలువురి ఇంట్రాన్ కంపెనీ ప్రతినిధులు మాట్లాడారు. అనంతరం కంపెనీలో అత్యంతప్రతిభ కనబరిచి నా ఉద్యోగులను కంపెనీ ప్రతినిధులు షీల్డ్ శాలువాతో ఘనంగా అభినందించారు.





### క్రీస్తు సువార్త సహవాస మందిరం చల్ల చింతలపూడిలో

# ఆదివారం ప్రత్యేక ప్రార్థనలు

- పాస్టర్ సుధాకర్ బాబు ఆధ్వర్యంలో రోగుల కొరకు ప్రజల కొరకు ప్రార్థనలు








**దెందులూరు జనవరి 19 నవభూమి** ఏసుక్రీస్తు నమ్మితే ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా ఇబ్బందులు వచ్చిన నీతి న్యాయం వైపు మాత్రమే ఉండడమే కాకుండా ప్రతినిత్యం ప్రార్ధన పరులై ఉండి దేవుని సేవ చేస్తూ ముందుకు వెళ్లాలని కష్టాలను బాధలను చూసి ప్రజలు కుంగిపోవద్దని చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన ప్రముఖ దైవజనులు పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు అన్నారు. దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలోని గౌడ వీధిలో . చల్ల చింతలపూడి గ్రామంలోను క్రీస్తు సువార్త సహవాస మందిరం ఆధ్వర్యంలో ప్రముఖ దైవజనులు. పాస్టర్ సరిపల్లి సుధాకర్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరం ఏసుక్రీస్తు అందరికీ మంచి చేయాలని అందరి జీవితాల్లో ఆనందం ఉండాలని ప్రతినిత్యం సాక్షిగా దేవుని యందు భయభక్తులు కలిగి జీవనం కొనసాగించాలని పాస్టర్ సుధాకర్ బాబు అన్నారు. యువ పాస్టర్లు వేగివాడ. కన్నాపురం. సీతంపేట తదితర గ్రామాల్లో దేవుని సువార్త ప్రకటిస్తున్న యువ దైవజనులు సరిపల్లి సునీల్. సుజరాజ్ పాల్ అందరి ఆరోగ్యం కోసం గ్రామస్తుల కొరకు సంఘం కొరకు ప్రజలందరి అభివృద్ధి సంక్షేమం కొరకు ప్రత్యేక ప్రార్ధన నిర్వహించారు. క్రైస్తవులు ఆదివారం ప్రార్ధనలలో పాల్గొన్నారు

### జిల్లాలో జనసేన పార్టీ అభివృద్ధి సంక్షేమంతో పాటు విద్య వైద్యాభివృద్ధికి

# మద్దుకూరి చేసిన సేవలు ప్రజలు మరువలేరు

- జనసేన జిల్లా నాయకుడు డాక్టర్ మద్దుకూరి చంద్రశేఖర్ సంతాపసభలో పలువురు ప్రముఖుల నివాళులు



**దెందులూరు జనవరి 19 నవభూమి** జనసేన పార్టీని ఏలూరు జిల్లాతో పాటు దెందులూరు నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో మరింతగా క్షేత్రస్థాయిలో బలోపేతానికి కృషి చేయడంతో పాటు విద్య వైద్యం సేవా రంగాల్లో విశేష సేవలందించిన స్వర్గీయ రిటైర్డ్ ప్రభుత్వ వైద్యులు స్వర్గీయ మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ లో.పలువురు జిల్లా మరియు రాష్ట్ర. జనసేన పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని మద్దుకూరి చంద్రశేఖర్ చేసిన సేవలను కొనియాడారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన వీర మహిళ నాయకురాలు కొఠారు లక్ష్మి తండ్రి. మరియు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషుకు మామగారైన మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ లో పలువురు జనసేన నాయకులు మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభను (పెద్ద కార్యం) ఏలూరు మినీ బైపాస్ లోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహించారు .జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులను పలువురు ప్రముఖులు పరామర్శించి సానుభూతి తెలిపారు. మద్దుకూరి చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు పులి శ్రీరాముల తో పాటు పలువురు ప్రముఖులు జనసేన నాయకులు కార్యకర్తలు వందలాదిమంది సంతాప సభలో పాల్గొని చంద్రశేఖరకు నివాళులర్పించారు. పార్టీలకు అతీతంగా తెలుగుదేశం భాజపా జనసేన నాయకులు విద్య వైద్య రాజకీయ వ్యాపార పలు రంగాలకు చెందిన ప్రముఖులతో పాటు జనసేన కార్యకర్తలు నాయకులు పెదపాడు దెందులూరు పెదవేగి ఏలూరు రూరల్ మండలాల నుండి పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

### ప్రజలందరినీ చల్లగా చూడాలంటూ గంగానమ్మకు

# మొక్కుకున్న గ్రామస్తులు



**దెందులూరు జనవరి 19 నవభూమి** పోతునూరు గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజలందరూ పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో అతివృష్టి అనావృష్టి కలగకుండా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పోతునూరు గ్రామ దేవత గంగానమ్మను గ్రామస్తులు కోరుకున్నారు. ఆదివారం దెందులూరు మండలం పోతునూరు గ్రామంలోని గంగానమ్మ జాతర కార్యక్రమాన్ని గ్రామస్తులందరూ సంయుక్తంగా నిర్వహించారు ఈ సందర్భంగా అమ్మవారికి నైవేద్య సమర్పించి పసుపు కుంకుమ నూతన వస్త్రాల సమర్పించి గంగారంలో దర్శించుకున్నారు కొంతమంది మొక్కులు చెల్లించుకున్నారు గ్రామస్తులు పెద్ద ఎత్తున గంగానమ్మ జాతర కార్యక్రమంలో పాల్గొన్నారు

## ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెదేపా కార్యకర్తను పరామర్శించిన మాజీ ఎంపీటీసీ సౌద్రి బసవ

### మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను కోరిన సౌద్రి బసవ



**కౌతాళం,జనవరి19 నవభూమి:** కౌతాళం మండలంలోని తిప్పలదొడ్డి గ్రామానికి చెందిన అద్దాల ఈరన్న కుమారుడు అద్దాల రవి అనారోగ్యం తో, కర్నూల్ ప్రభుత్వ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపీటీసీ సౌద్రి బసవ కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ కు ఆదివారం వెళ్లి వారిని పరామర్శించారు. అలాగే ఆయన ఆరోగ్య స్థితిగతులను తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

## యోగి వేమన పద్యాలు పలకని తెలుగువారుండరు

### జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్



**బాపట్ల– నవభూమి :** యోగి వేమన పద్యాలు పలకని తెలుగువారుండరని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ అన్నారు.యోగి వేమన జయంతి సందర్భంగా స్థానిక జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సంయుక్త కలెక్టర్ ఛాంబర్లో ఆదివారం యోగివేమన చిత్రపటానికి సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్ పూలమాలవేసి జ్యోతి వెలిగించారు.ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ యోగి వేమన తెలుగు భాషలో భారతీయ తత్వవేత్త,కవి అని అన్నారు.వారి కవితలు సరళమైన భాష,స్థానిక యాసలను కలిగి ఉంటాయన్నారు.అందుకే వారి కవితలు పరిస్థితి చెందాయని అన్నారు.తెలుగువారు వేమన పద్యాలను వల్లేవేస్తూ ఉంటారన్నారు.యోగి వేమన జీవిత చరిత్రపై చలనచిత్రం కూడా నిర్మించాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారి జివి శివలీల,సిబ్బంది పాల్గొన్నారు.

## ఆనంద్ బాబుకి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేగేశన



**బాపట్ల – నవభూమి :** మండలంలోని గోపాపురం గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ మండల మహిళా నాయకురాలు దండమూడి సంధ్యారాణి భర్త దండమూడి ఆనంద్ బాబు మృతి చెందిన విషయం తెలుసుకుని వారి పార్థివ దేహానికి ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనంద్ బాబుకి తెలుగుదేశం పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన బాధ్యతగా తీసుకుని విజయవంతం చేయడంలో ముఖ్య పాత్ర పోషించేవారన్నారు.గోపాపురం గ్రామ అభివృద్ధికి ఎంతో పాటు పడిన ఆనంద్ బాబు నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబానికి అండగా ఉంటామని బరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో కావూరి శ్రీనివాసరెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు ముక్కామల సాంబశివరావు,దగ్గుమల్లి రాణి,మాజీ ఎంపీటీసీ కాగిత నాగభూషణ కుమారి,తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

### గోపన్నపాలెం గ్రామాన్ని జిల్లాలోని ఉత్తమ గ్రామపంచాయతీగా

# తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

- దెందులూరు మండలం టిడిపి అధ్యక్షుడు మాగంటి





**దెందులూరు జనవరి 19 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలోనే గోపన్నపాలెం గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకువెళ్లి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ సహాయ సహకారాలతో గోపన్నపాలెం గ్రామపంచాయతీని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని గోపన్నపాలెం గ్రామ మాజీ సర్పంచ్.దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు ). జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా త్రాగునీటి ఇబ్బందులు లేకుండా గ్రామంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలని దానిపై గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో మండల టిడిపి అధ్యక్షుడు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు పర్యటించారు.ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతా సుబ్బారావు. చలసాని శ్రీధర్ మారగాని సత్యనారాయణ.మాజీ ఎంపీటీసీ కొలంటి భవాని ప్రసాద్. సాగునీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడు చమ్మలమూడి రాము. టిడిపి నేత బజారు గణేషు. టిడిపి నాయకులు ఏనుగు కేబుల్ శీను. పలగాని మంగారావు. కాటు శివ. సింహాద్రి సతీష్. కాళిదాసు సుబ్బారావు. తెలుగు యువత నాయకుడు బొర్రా చందు. ఏనుగు అచ్చారావు. జనసేన నాయకులు కొండేటి హనుమంతు.జనసేన తోట రామకృష్ణ. పూజారి శ్రీనివాసరావు. ఆళ్ల బాలాజీ.ఇలివేల సత్యనారాయణ. జిల్లా రవి.తదితరులు పాల్గొన్నార గోపన్న పాలెం పంచాయతీ వేగవరం గ్రామంలో జల జీవన్ మిషన్ లో భాగంగా కూలంబి పేట లో పైప్ లైన్ పరిశీలించిన దెందులూరు మండలం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు పరిశీలించారు

# మెడికల్ షాప్ ప్రారంభం

- ఆర్ కె మెడికల్ షాప్ అధినేతలు సుబ్బయ్య,రవి
- అట్టహాసంగా ఆర్ కె మెడికల్ షాప్ ప్రారంభం
- ఆర్ కె మెడికల్ షాప్ ప్రారంభం సందర్భంగా డిస్కౌంట్ అందిస్తున్నాం
- ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోండి

**నెల్లూరు,జనవరి 19,నవభూమి::** నెల్లూరు నగరంలోని పొదలకూరు దగ్గర సాయిబాబా గుడి ఎదురుగా నూతన ఆర్ కె మెడికల్స్, సర్జికల్స్ షాప్ ను ప్రారంభించామని.. ఈ మెడికల్ షాప్ ప్రారంభం సందర్భంగా డిస్కౌంట్లు అందిస్తున్నామని.. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆర్ కె మెడికల్ షాప్ అధినేతలు కే సుబ్బయ్య,ఎన్ రవి కోరారు. నెల్లూరు నగరంలోని పొదలకూరు రోడ్ లో సాయిబాబా గుడి ఎదురుగా నూతన ఆర్ కె మెడికల్స్, సర్జికల్స్ షాప్ ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఆర్ఎంపీ డాక్టర్ వేణుగోపాల్ పాల్గొని.. ఆర్ కె మెడికల్ షాప్ అధినేతలు కే సుబ్బయ్య,ఎన్ రవి,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి అట్టహాసంగా ఆర్ కె మెడికల్ షాప్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆర్ కె మెడికల్ షాప్ అధినేతలు కే సుబ్బయ్య,ఎన్ రవి లు మాట్లాడుతూ ఆర్ కె






మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ మెడికల్ షాపులో అన్ని రకాల మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ మెడికల్ షాపులో కొనుగోలు చేసిన మందులపై ప్రత్యేక డిస్కౌంట్ అందిస్తున్నామని.. అంతేకాకుండా మరి ముఖ్యంగా 9491551503 ఈ ఫోన్ నెంబర్ కు వాట్సప్ ద్వారా అన్ని రకాల మందులు ఆర్డర్ చేసుకొని అవకాశం కల్పించామన్నారు.మందులు ఆర్డర్ చేసిన కస్టమర్లకు నెల్లూరు నగరం నుంచి కేవలం 5 కిలోమీటర్ దూరం వరకు ఉచిత హోమ్ డెలివరీ సదుపాయం అందిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని నగర ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ కె మెడికల్ షాప్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# దానగుణం దాతృత్వం మానవ జీవితంలో ఒక భాగంగా ఉండాలి



**బాపట్ల –నవభుమి :** దానగుణం దాతృత్వం మానవ జీవితంలో ఒక భాగమని కరుణ జీవన్ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇనకోల్లు పోలీసు రావు పేర్కొన్నారు.ప్రతినెల పదిమందికి చేయూత ఇవ్వాలని ఉద్దేశంతో మినిస్ట్రీస్ నెలకొల్పమన్నారు.చైతన్య పర్చాలి అనే అంశంలో భాగంగా ఆదివారం పెద్దగొల్లపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న గాదె వెంకటరెడ్డి గిరిజన కాలనీలో పది మంది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పోలీసురావు మాట్లాడుతూ పిల్లలని స్థానిక పాఠశాల పంపిస్తూ చక్కగా చదివించాలని,చదువు మాత్రమే జీవితాలను బాగు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏం.శ్రీనివాసరావు,ఐ.నరేంద్ర వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# త్రైమాసిక పన్నును వారం రోజులు ముందుగానే చెల్లించాలి



**బాపట్ల – నవభుమి :** సాంకేతిక సమస్యలు అధిగమించేందుకు గాను ఈ త్రైమాసిక పన్నును వారం రోజులు ముందుగానే చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి టి.కె.పరంధామ రెడ్డి విజ్ఞప్తి చేశారు.31వ తేదీన క్వార్టర్‌కు సంబంధించి ఈ నెల 31 లోపు చెల్లించవలసిన పన్నులను నేషనల్ సాఫ్ట్ వేర్ ద్వారా చెల్లించవలసి ఉన్నందున ఇ-కెవైసి,మండల్ మాపింగ్‌లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని వాహన యజమానులను ఆయన కోరారు.లేని యెడల పన్ను చెల్లించుట వీలు కాదన్నారు.అదే విధంగా ఇతర రాష్ట్రాలలో వాహన కేసులు బకాయి ఉన్న యెడల పన్ను చెల్లించుట వీలు కాదని వాటిని వెంటనే క్లియర్ చేసుకోవలసిన అవసరం ఉందని తెలిపారు.ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని ఆఖరి రోజు వరకు వేచి ఉండకుండా సాంకేతిక సమస్యలను అధికమించేందుకు వారం రోజులు ముందుగానే ఈ త్రైమాసిక పన్నును చెల్లించాలని రవాణా వాహన యజమానులను డిస్ట్రిక్ట్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ కోరారు.

# శివాలయంషెడ్డు నిర్మాణానికి 10 వేల రూపాయలు విరాళం

**మాడుగుల జనవరి 19 నవభూమి** మాడుగుల: మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో శివాలయం షెడ్డు నిర్మాణానికి 10 వేల రూపాయలను విశ్రాంత ఏ ఆర్ పోలీస్ రాపర్తి సూర్య నారాయణ విరాళంగా అందజేశారు.ఆలయ కమిటీ అధ్యక్షుడు చింతా వెంకట నారాయణ మూర్తి , కార్యదర్శి పడాల అప్పల నరసయ్య 10 వేల రూపాయలను ఆదివారం విరాళంగా అందజేశారు.ఆలయ ప్రతినిధులు దాతలను అభినందించారు. అలాగే ఆ కాశీ విశ్వేశ్వర స్వామి వారి కృప వారిపై ఎల్లవేళలా ఉండాలని కోరారు.



## జనసేన నాయకులు మద్దుకూరికి

# పలువురు ప్రముఖులు నివాళులు

- ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ.జడ్పీ చైర్మన్ ఘంట పద్మశ్రీ ప్రసాదరావు
- ఎమ్మెల్యే చింతమనేని, ఎమ్మెల్సీ జయమంగళ జడ్పీ చైర్మన్ పద్మశ్రీ
- మంచి డాక్టర్‌గా మద్దుకురికి మంచి పేరుంది







**దెందులూరు జనవరి 19 నవభూమి** విద్య వైద్యం సేవా రంగాల్లో విశేషమైన సేవలందించిన స్వర్గీయ రిటైర్డ్ ప్రభుత్వ వైద్యులు స్వర్గీయ మద్దుకూరి చంద్రశేఖర్ మృతి చెందడం చాలా బాధాకరమని అలాంటి వ్యక్తి సమాజానికి ఎంతైనా అవసరమని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ. ఏలూరు జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు. తపన స్వచ్ఛంద సంస్థల చైర్మన్ .భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి. జిల్లా ప్రముఖులు కరాటం రాంబాబు అన్నారు. ఆదివారం ఏలూరులోని క్రాంతి కళ్యాణమండపంలో దెందులూరు నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రముఖులు పాల్గొని మద్దుకూరి చంద్రశేఖర్ చేసిన సేవలను కొనియాడారు. దెందులూరు నియోజకవర్గానికి చెందిన వీర మహిళ నాయకురాలు కొఠారు లక్ష్మి తండ్రి. మరియు దెందులూరు నియోజకవర్గం జనసేన పార్టీ ముఖ్య నాయకులు కొఠారు ఆదిశేషుకు మామగారైన మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభ లో పలువురు జనసేన నాయకులు మద్దుకూరి చంద్రశేఖర్ సంతాప సభను (పెద్ద కార్యం) ఏలూరు మినీ బైపాస్ లోని క్రాంతి కళ్యాణ మండపంలో నిర్వహించారు .జనసేన నాయకులు కొఠారు ఆదిశేషు లక్ష్మీ దంపతులను పలువురు ప్రముఖులు పరామర్శించి సానుభూతి తెలిపారు. మద్దుకూరి చంద్రశేఖర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ గుమ్మడి వెంకట చైతన్య కృష్ణ. మాల మహాసేన నాయకులు పలువురు ప్రముఖులు. మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మండూరు బుజ్జి గోపాల్. కాపు సంక్షేమ సంఘం అధ్యక్షులు పూలి శ్రీరాముల తో పాటు పలువురు ప్రముఖులు జనసేన నాయకులు కార్యకర్తలు వందలాదిమంది సంతాప సభలో పాల్గొని చంద్రశేఖరకు నివాళు లర్పించారు. పార్టీలకు అతీతంగా తెలుగుదేశం భాజపా జనసేన నాయకులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు.

# "డ్రై ఫ్రూట్ హౌస్"ను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీకాంత్





**నెల్లూరు,జనవరి 19, (నవభూమి)::**నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ ప్రాంతంలో నూతన డ్రై ఫ్రూట్ హౌస్ ప్రారంభానికి ముఖ్య అతిథులుగా 16వ డివిజన్ కార్పొరేటర్ శ్రీకాంత్,బిల్డింగ్ అధినేత పవన్ కుమార్, అడ్వకేట్ మోహన్ రావులు పాల్గొని.. డ్రై ఫ్రూట్ హౌస్ అధినేతల ఇఫాన్ మొద్దీన్, మేనేజర్ ఎండి సోయాబ్ లతో కలిసి అట్టహాసంగా డ్రై ఫ్రూట్ హౌస్ ను ప్రారంభించారు.డ్రై ఫ్రూట్ హౌస్ ప్రారంభానికి విచ్చేసిన ముఖ్య అతిథులకు శాలువాలతో ఘనంగా డ్రై ఫ్రూట్ హౌస్ అధినేతల ఇఫాన్ మొద్దీన్ సత్కరించారు.ఈ సందర్భంగా డ్రై ఫ్రూట్ హౌస్ అధినేతల ఇఫాన్ మొద్దీన్ మాట్లాడుతూ నెల్లూరు నగరంలోని చిల్డ్రన్స్ పార్క్ రోడ్డులో నూతనంగా డ్రై ఫ్రూట్ హౌస్ ను ప్రారంభించామన్నారు.డ్రై ఫ్రూట్ హౌస్ ప్రారంభానికి విచ్చేసిన ముఖ్య అతిథులు అందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భారత దేశంలోనే డ్రై ఫ్రూట్ హౌస్ 190 బ్రాంచులు ఉన్నాయని.. నెల్లూరు నగరంలో డ్రై ఫ్రూట్ హౌస్ 191 బ్రాంచ్ ను ప్రారంభించామన్నారు.ఈ డ్రై ఫ్రూట్ హౌస్ లో దేశ విదేశాలకు చెందిన అన్ని రకాల డ్రై ఫ్రూట్ అందుబాటులో ఉన్నాయన్నారు. అన్ని రకాల డ్రై ఫ్రూట్ సరసమైన ధరలకే అందిస్తున్నామని.. నెల్లూరు నగర ప్రజలందరూ డ్రై ఫ్రూట్ హౌస్ ను సందర్శించి ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డ్రై ఫ్రూట్ హౌస్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## మోద కొండమ్మ అమ్మవారికి 10 వేల రూపాయలను విరాళంగా అందజేసిన భక్తులు



**మాడుగుల జనవరి 19 నవభూమి** : మండలం లోని ఎమ్.కోడూరులో వేంచేసియున్న గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన భక్తులు 10 వేల రూపాయలను విరాళంగా అందజేశారు. గ్రామానికి చెందిన జోగినేడు గంగతల్లి కుమారుడు న్యాయవాది పైలా కొండలరావు కమల దంపతులు అమ్మవారికి 10 వేల రూపాయలను ఆలయ కమిటీ చైర్మన్ గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కి అందజేశారు.దాతలను ఆలయ కమిటీ చైర్మన్ అభినందించారు.ఈ కార్యక్రమం లో ముమ్మిన రమణ బాబు , పడాల అప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కళలను కాపాడుకోవాలి

**యద్దనపూడి, నవభూమి** : అంతరించిపోతున్న కళ లను కాపాడుతూ పురాతన ఆచార వ్యవహారాలను భావితరాలవారికి తెలి యజే యాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివ రావు పిలుపునిచ్చారు. అనంతవరంలో నాలుగురోజుల నుంచి జరుగుతున్న ఎన్టీ ఆర్ కళాపరిషత్ తృతీయ ఉభయ తెలు గు రాష్ట్రాల నాటికల పోటీలు శనివారం రాత్రితో ముగిశాయి. నాటిక ప్రదర్శనలకు ముందుగా ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం సభా వేదికపైన కళాపరిషత్ అధ్యక్షుడు గుదే పాండురంగారావు అధ్యక్షత వహించగా, ముఖ్య అతి థిగా ఎమ్మెల్యే ఏలూరి మాట్లాడారు. కళల ను కాపాడేందుకు, కళాకారులకు ప్రోత్సా హం అందించేందుకు పరిషత్‌లో చేస్తున్న కృషిని ఏలూరి అభినందించారు. పల్లెల్లో ఇంతగొప్పగా మూడేళ్ల నుంచి ఎన్టీఆర్ కళాపరిషత్ నాటిక పోటీలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. కళాపోషకులు, కళాప్రియులు సహకారంలో భవిష్యత్‌లో కూడా కళాపరిషత్‌లు నిర్వహించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రదర్శించిన నాటికల ఇతివృత్తాలలో మన జీవితాలకు దగ్గరగా ఉన్న వాటిలో మంచిని స్వీకరించి, చెడును వదిలేయాలన్నారు.పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసేవారు కూడా కళారంగంపై ఉన్న మక్కువతో, నటనపై ఉన్న ఆసక్తితో రంగస్థల కళాకారులుగా గుర్తింపు పొందిన వారున్నారని ఏలూరి పలువురిని ఉదహరించారు. మరో ముఖ్య అతిథి ఏపీ క్రియేటివ్ కల్చర్ కమిషన్ చైర్మన్ పొడపాటి తేజస్విని మాట్లాడుతూ కళాకారులు సున్నిత మనస్కులని, వారి నటనకు ప్రేక్షకులు కొట్టే చప్పట్లు వారికి బంగారు ఆభరణాలు వంటివని అన్నారు. కార్యక్రమంలో కందిమళ్ల సాంబశివ రావు, కొండ్రగుంట జయరావు, గుదే తారకరామారావు, మండవ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.



# బొందిలి కులస్తులను ఓబీసీలో చేర్చాలి

- ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ సింగ్
- ఆంధ్రప్రదేశ్ బొందలి సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన ఎన్ కృష్ణ సింగ్
- ఆంధ్రప్రదేశ్ బొందలి సంఘం రాష్ట్ర సర్వసభ సమావేశం











**నెల్లూరు,జనవరి 19, (నవభూమి)::**బొందిలి కులస్తులను ఓబీసీలో చేర్చాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు ఆంధ్రప్రదేశ్ బొందలి సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులు ఆర్ శ్రీనివాస్ సింగ్ డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం రాష్ట్ర సర్వసభ్య సమావేశాన్ని ఓ కళ్యాణ మండపంలో నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా కే శంకర్ సింగ్, రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్ కృష్ణ సింగ్, ప్రధాన కార్యదర్శిగా ఎం మోహన్ సింగ్,ట్రెజరర్ గా గులాబీ సునీతాబాయి,ఉపాధ్యక్షులుగా బి సత్యం బాబు సింగ్,గౌరవ మహిళ అధ్యక్షురాలిగా లలితా బాయిలను అందరి సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సంఘంలో నూతనంగా ఎనకైనా సభ్యులందరికీ పలువురు సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎన్ కృష్ణ సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘంలో తనను రెండోసారి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.బొందిలి కులస్తుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకుని వెళ్లే విధంగా తన వంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో తమిళనాడు బొందిలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జె సింగ్, ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం నెల్లూరు జిల్లా గౌరవ అధ్యక్షులు ఆర్ కోటి సింగ్,ఆంధ్రప్రదేశ్ బొందిలి సంఘం నెల్లూరు జిల్లా కార్యదర్శి అల్లూరు నాగేంద్ర సింగ్,ట్రెజరర్ చంద్రభాను సింగ్, తమిళనాడు,తెలంగాణ,ఆంధ్ర రాష్ట్రాల బొందిలి సంఘం నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ గౌడ్ సేవా సమితి

# చేయూత కార్యక్రమం

- దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థి నూతి రవీందర్ గౌడ్
- విద్యతోనే గ్రామాల అభివృద్ధి ప్రతి ఒక్కరూ చదువుకుని అభివృద్ధి చెందాలి
- బీసీలకు రాజ్యాధికారం రావాల్సిందే





**దెందులూరు జనవరి 19 నవభూమి** ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే నినాదంతో చేయూత అనే సంస్థను ఏర్పాటు చేసి ప్రతి నల నిరుపేద కుటుంబానికి నిత్యసర సరుకులు బియ్యం కొంత ఆర్థిక సహాయాన్ని అందిస్తున్న చేయూత సంస్థకు అభినందనలు దెందులూరు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నూతి రవీందర్ గౌడ్ అన్నారు. చేయూత ద్వారా ఒక కుటుంబానికి నిత్యవసర సరుకులు చేయూత ఆధ్వర్యంలో అందజేశారు అనంతరం రవీందర్ గౌడ్ మాట్లాడుతూ చదువుకుంటేనే అభివృద్ధి సాధ్యమని గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరు చదువుకుని ఉన్నత స్థానాల్లోకి వెళ్లాలని బీసీలకు రాజ్యాధికారం వచ్చినాడు మంచి పరిపాలన అందించగలుగుతామని చల్లచింతలపూడి గ్రామ ప్రముఖులు. గౌడ సేవా సమితి నాయకులు జై గౌడ సేన జిల్లా అధ్యక్షులు దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసిన నూతి రవీందర్ గౌడ్ అన్నారు. ఆదివారం దెందులూరు మండలం చల్ల చింతలపూడి గ్రామంలో ని విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు లను స్థానిక నాయకులతో కలిసి ఆదివారం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ జై గౌడ సేన సేవా సమితి ఆధ్వర్యంలో అందజేశారు కార్యక్రమం జరిగింది ఆ కార్యక్రమంలో సేవల సభ్యులందరూ పాల్గొన్నారు అలాగే దెందులూరు నియోజకవర్గం ఇండిపెండెంట్ ఎమ్మెల్యే నూతి రవీంద్ర గౌడ్ పాల్గొని అక్కడున్న చిన్నపిల్లలకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేశారు